# కునాల్ కమ్రాకు ముందస్తు బెయిల్

చెన్నై :అమృత్ తెలంగాణ: స్టాండప్ కమెడియన్ కునాల్ కమ్రాకు శుక్రవారం మద్రాస్ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. అంతర్రాష్ట్ర ముందస్తు బెయిల్ కోరుతూ కమ్రా మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. జస్టిస్ సుందర్ మోహన్ ధర్మాసనం ఎదుట అత్యవసర విచారణ కోరుతూ కమ్రా తరపున న్యాయవాది వి. సురేష్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. గురువారం రాత్రి ఈ–ఫైలింగ్ ద్వారా ఈ పిటిషన్ దాఖలు చేయగా, శుక్రవారం విచారణ చేపట్టిన కోర్టు ఏప్రిల్ 7 వరకు మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసు రాజకీయ ప్రేరేపితమని, భావ ప్రకటనా స్వేచ్ఛను అడ్డుకునే యత్నమ ని పేర్కొన్నారు. తాను నిర్దోషినని, ఒక కళాకారుడిని వేధించడం, అడ్డుకోవడం లక్ష్యంగా పనికిరాని ఫిర్యాదుతో కేసులో ఇరికించారని కమ్రా పిటిషన్‌లో పేర్కొ న్నారు. తన భద్రత, రానున్న ప్రభుత్వ సెలవుల ఆందోళనల ద ృష్ట్యా అంత ర్రాష్ట్ర ముందస్తు బెయిల్ కోరుతున్నట్టు తెలిపారు.


అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక


# ఆరోపణలు నిరాధారం

తిరువనంతపురం:అమృత్ తెలంగాణ: సీఎంఆర్‌ఎల్–ఎక్సలాజిక్ లావాదేవీలపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, ఆయన కుమార్తెపై దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్లను శుక్రవారం కేరళ హైకోర్టు కొట్టివేసింది. సీఎం కుమార్తె టి. వీణ యాజమాన్యంలోని ఎక్సలాజిక్ సొల్యూషన్స్ లిమిటెడ్ (ప్రస్తుతం పనిచేయని) , కొచ్చిన్ మినరల్స్ అండ్ రూటైల్ లిమిటెడ్ (సీఎంఆర్‌ఎల్)ల మధ్య ఆర్థిక లావాదేవీలు జరిగాయన్న ఆరోపణలపై విజయన్, ఆయన కుమార్తెలపై దర్యాప్తు చేపట్టాలంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే మాథ్యూ కుజల్నాధన్, ఆర్‌టీఐ కార్యకర్త గిరీష్‌బాబు (లేటు) పిటిషన్లు దాఖలు చేశారు.కాంగ్రెస్ ఎమ్మెల్యే కుజల్నాదన్ దాఖలు చేసిన పిటిషన్‌పై ముఖ్యమంత్రి విజయన్, ఆయన కుమార్తెకు గతంలో కోర్టు నోటీసులు జారీ చేసింది.సీఎంఆర్‌ఎల్–ఎక్సలాజిక్ లావాదేవీలపై దర్యాప్తు కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను ప్రత్యేక కోర్టు నిఘా , అవినీతి నిరోధక బ్యూరో (వీఏసీబీ) కొట్టివేసింది.


సంపుటి: 01 సంచిక : 177. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ శనివారం.29.03.2025 పేజీలు:4, వెల:రూ.1.00


# అత్యంత శక్తిమంతుల జాబితాలో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: పరిపాలనా నైపుణ్యం.. ప్రభావవంతమైన రాజకీయంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత శక్తిమంతమైన నాయకునిగా నిలిచారు. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ 2025 సంవత్సరానికి సంబంధించి దేశంలోని వివిధ రంగాల్లో అత్యంత శక్తిమంతులైన 100 మంది ప్రముఖుల జాబితాను విడుదల చేసింది. ఇందులో రేవంత్ 28వ స్థానం దక్కించుకున్నారు. 2024 సంవత్సరపు జాబితాలో 39 స్థానంలో ఉన్న ఆయన ఏడాది కాలంలోనే ఏకంగా 11 స్థానాలు ఎగబాకి 28వ స్థానానికి చేరుకున్నారు. దేశంలోని రాజకీయ, వ్యాపార, క్రీడా, వినోద రంగాల్లో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులు ఈ జాబితాలో ఉన్నారు. తెలంగాణలో తీసుకువచ్చిన మార్పులు, వ్యూహాత్మక రాజకీయ కార్యకలాపాలు, దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలో పోషిస్తున్న ప్రముఖమైన పాత్రతో ఈ గుర్తింపు లభించింది. తనదైన శైలిలో భారత రాజకీయాల్లో ఆయన చూపుతున్న ప్రభావం, నాయకత్వ లక్షణాలతో ఆయన ర్యాంకు మెరుగుపడింది.

ఒక ప్రాంతీయ నాయకుడినే కాకుండా దేశంలోనే అత్యంత శక్తిమంతమైన, చురుకైన ముఖ్యమంత్రుల్లో ఒకరిగా నిలిచారు. ప్రాంతీయ అవసరాలను జాతీయ ప్రాధాన్యతలతో సమన్వయం చేయగలిగిన మేధో సంపత్తి, వ్యూహాత్మక దృక్పథం రేవంత్‌ను కీలక నాయకునిగా నిలిపేలా చేశాయి. శక్తిమంతులై వంద మంది జాబితాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మొదటి 10 స్థానాల్లో ఉన్నారు.

సుపరిపాలనకు అద్దం: మహేశ్‌కుమార్‌గౌడ్

పారదర్శకమైన పాలన, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడినందుకే ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ అత్యంత శక్తిమంతుల జాబితా–2025లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గుర్తింపు లభించిందని పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ గుర్తింపుతో ప్రజల పట్ల ముఖ్యమంత్రి బాధ్యతను మరింత పెంచిందని ఆయన పేర్కొన్నారు. ప్రాంతీయ నేతలు జాతీయ విధానాల రూపకల్పనలో మరింత ప్రభావం చూపుతున్నారనడానికి ఇదే నిదర్శనమని పేర్కొన్నారు.

# అన్ని రకాల విత్తనాలను అందుబాటులో ఉంచుతాం



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: వానాకాలం సీజన్‌కు అన్ని రకాల విత్తనాలను ముందుగానే రైతులకు అందుబాటులో ఉంచుతామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడిలంచారు. విత్తనోత్పత్తి చేసే రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో వానాకాలం –2025 పంటలకు కావల్సిన విత్తనాలు, సరఫరా, లభ్యతపై మంత్రి సమీక్షించారు. నాణ్యమైన విత్తనాల ఎంపికలో, కొనుగోళ్ళలో రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వరి సాగు చేస్తున్న రైతుల నుంచి బెరుకులు ఎక్కువగా రావడం, తొందరగా కంకి రావడం లాంటి ఫిర్యాదులు వస్తున్నాయని వివరించారు. నాణ్యమైన విత్తనాన్ని రైతులకు అందుబాటులో ఉంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొన్నిసార్లు విత్తనోత్పత్తి చేస్తున్న రైతులు నష్టపోతున్నారని తెలిపారు. విత్తన కంపెనీలకు, రైతులకు మధ్య వారధిగా ఉన్న ఆర్గనైజర్లలో కొంత మంది రైతులకు దక్కాల్సిన ధరను, ఇవ్వాల్సిన డబ్బులను చెల్లించకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. సీడ్ మెన్ అసోసియేషన్, కంపెనీ ప్రతినిధుల మధ్య విత్తనోత్పత్తి ఒప్పందాలు కుదిరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా కంపెనీలపై ఫిర్యాదులు వస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. విత్తనాల ఎంపిక, కొనుగోళ్లలో పాటించాల్సిన విషయాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి మాట్లాడుతూ వానాకాలం 2025లో 66.80 లక్షల ఎకరాల్లో వరి, ఆరు లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, 50 లక్షల ఎకరాల్లో పత్తి, తొమ్మిది లక్షల ఎకరాల్లో సోయా చిక్కుడు సాగు అవుతుందని అంచనా వేశామని తెలిపారు. 16.70 లక్షల క్వింటాళ్ళ వరి విత్తనాలు, 0.48 లక్షల మొక్కజొన్న, 89 లక్షల పత్తి ప్యాకెట్లు, 1.35 లక్షల క్వింటాళ్ళ సోయాచిక్కుడు సాగవుతాయని తెలిపారు. ఈసారి సన్న వరి సాగు పెరిగే అవకాశం ఉందనీ, పెద్ద మొత్తంలో అందుబాటులో ఉంచుతామని చెప్పారు. పత్తి కోసం 2.4 కోట్ల విత్తన ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లాల వారీగా, ప్రాంతాల వారీగా డిమాండ్ ఉన్న పత్తి రకాలను అవసరం కంటే అధిక మొత్తంలో తెప్పించి రైతులకు అందుబాటులో ఉంచేందుకు కంపెనీలకు ఆదేశాలు ఇచ్చినట్టు తెలిపారు. పచ్చిరొట్ట విత్తనాలను కూడా ఏప్రిల్ మాసంలోనే సరఫరా చేస్తామన్నారు. సమావేశంలో వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, టీజీ సీడ్స్ చైర్మెన్ సుంకేట అన్వేష్ రెడ్డి, సీడ్స్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, సీడ్ మెన్ అసోసియేషన్ ప్రతినిధులు, వివిధ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆ ప్లేట్ల కదలికలే కారణం




అమృత్ తెలంగాణ: శుక్రవారం సంభవించిన శక్తివంతమైన భూకంపాలు మయన్మార్, బ్యాంకాక్‌లను కుదిపేశాయి. తీవ్ర స్థాయిలో ఆస్తి నష్టం సంభవించినెపిడా, బ్యాంకాక్ : శుక్రవారం సంభవించిన శక్తివంతమైన భూకంపాలు మయన్మార్, బ్యాంకాక్‌లను కుదిపేశాయి. తీవ్ర స్థాయిలో ఆస్తి నష్టం సంభవించింది. మృతుల సంఖ్య కూడా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అసలు భూకంపం ఎందుకు వస్తుందనే ప్రశ్న వేసుకుంటే..భూ వైజ్ఞానిక పరిశోధనల ప్రకారం..భూగర్భంలో గల టెక్టానిక్ ప్లేట్ల కదలిక కారణంగా భూ గర్భం నుంచి ఒక్కసారిగా విపరీతమైన శక్తి విడుదలై భూ ఉపరితలంపైకి వస్తుంది. భూమి యొక్క వెలుపలి కవచమైన లిథోస్పియర్ పెద్ద పెద్ద పలకలుగా విభజించబడి వుంటుంది. ఈ పలకలు చాలా నెమ్మదిగా కదులుతుంటాయి. ఇవి ఒకదానిని మరొకటి ఢ కొన్నపుడు లేదా దూరంగా జరిగినపుడు, రెండు పలకలు రాసుకున్నపుడు పెద్ద మొత్తంలో శక్తి ఉద్భవిస్తుంది. ఈ శక్తి భూకంప తరంగాలుగా విడుదలవుతుంది. దాంతో భూమి ఒక్కసారిగా కంపిస్తుంది. అయితే సహజమైన ఈ కారణాలతో పాటు మానవ కార్యకలాపాలు కూడా భూ లోపలి పొరలపై తీవ్రమైన ఒత్తిడి రాజేసి ప్రకంపనలకు కారణమవుతున్నారని భూ విజ్ఞాన శాస్త్రవేత్తలు తెలిపారు. భారీ నీటి నిల్వ ప్రాజెక్టులు, గనుల తవ్వకాలు వంటివి వీటిలో ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.

సాగింగ్ ఫాల్ట్ అంటే

ఇండియన్ ప్లేట్, బర్మా మైక్రో ప్లేట్ మధ్య గల ప్రధాన సరిహద్దు పాయింట్ అయిన సాగింగ్ ఫాల్ట్ పొడవునా మయన్మార్ ప్రాంతం వుంది. భూమి పొరల అమరికలో లోపాలు వుండడాన్నే ఫాల్ట్ అని పిలుస్తారు. అందువల్లనే ఇక్కడ భూకంపాలు ఎక్కువగా సంభవిస్తూంటాయి. 1200 కిలోమీటర్ల పొడవునా గల ఈ ఫాల్ట్ కారణంగా మయన్మార్ అంతటా భూమిలోపల సెస్మిక్ యాక్టివిటీ ఎక్కువగా జరుగుతూ వుంటుంది. ఈ ప్లేట్లు ఏడాదికి 11 మిల్లీమీటర్లు నుండి 18 మిల్లీమీటర్ల చొప్పునే కదులుతూ వుంటాయి. కాలక్రమంలో నిరంతరంగా ప్లేట్ల కదలిక వల్ల ఒత్తిడి గణనీయంగా పేరుకుపోతుంది. అలా పేరుకుపోయిన ఒత్తిడి, ఒక్కసారిగా శక్తి రూపంలో విడులవుతుంది. అప్పుడు భూకంపం సంభవిస్తుంది.

వందేండ్లలో 14 భూకంపాలు

ఈ సాగింగ్ ఫాల్ట్ కారణంగా మయన్మార్‌లో భూకంపాలు ఎక్కువగా సంభవిస్తూ వుంటాయి. అందుకే ఈ ప్రాంతాన్ని రెడ్ జోన్ అంటారు. గత వందేండ్లలో ఈ ప్రాంతంలో 6 కంటే తీవ్రత ఎక్కువగా వున్న భూకంపాలు 14 వరకు వచ్చాయి. 1946లో వచ్చిన భూకంపం తీవ్రత 7.7 కాగా, 1956లో 7.1 తీవ్రత నమోదైంది. 1988లో, 2004ల్లో వచ్చిన భూకంపాల్లో వందలాదిమంది మరణించారు. 2011లో, 2016లో, తాజాగా 2025లో భూకంపాలు వచ్చాయి.

# పోలీసుల విచారణకు బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి



శంకర్‌పల్లి :అమృత్ తెలంగాణ: భూ కబ్జా కేసులో బీఆర్‌ఎస్ ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పోలీసుల విచారణకు హాజరయ్యారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మోకిలా పోలీసులు జీవన్‌రెడ్డిని విచారించారు. టంగుటూరు భూ వివాదం కేసులో ఏసీపీ రమణగౌడ్ ఆధ్వర్యంలో జీవన్‌రెడ్డిని మోకిలా సీఐ వీరబాబు 3 గంటలపాటు విచారించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. టంగుటూరులోని తన సొంత భూమి సుమారు 56 ఎకరాలను మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డితో పాటు ఆయన కుటుంబీకులు కబ్జా చేశారని సామ దామోదర్‌రెడ్డి 2024 మే 27వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశారు. సామ దామోదర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు జీవన్‌రెడ్డితో పాటు ఆయన భార్య రజిత, తల్లిపై కేసు నమోదు చేశారు. అయితే ఇటీవలే జీవన్‌రెడ్డి భార్య రజిత, తల్లికి హైకోర్టులో ఊరట లభించింది. కానీ జీవన్‌రెడ్డికి ఊరట లభించకపోవడంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు జీవన్‌రెడ్డిని అరెస్టు నుంచి మినహాయింపు ఇస్తూ కేసు విషయంలో పోలీసులకు సహకరించాలని ఆదేశాలు జారీ చేసింది. దాంతో జీవన్‌రెడ్డి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆర్డర్ కాపీతో మోకిలా పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. పోలీసులు ఆయన్ను సుమారుగా మూడు గంటల పాటు విచారించారు. సామ దామోదర్‌రెడ్డికి చెందిన 170 ఎకరాల్లో ఎంత భూమిని కొనుగోలు చేశారు? ఏ సంవత్సరంలో ఎవరెవరిపై ఎంత భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు..? ఎక్కడ భూమిని ఎంత రేటుకు కొనుగోలు చేశారు..? అనే విషయాలపై జీవన్‌రెడ్డిని పోలీసులు ఆరా తీసినట్టు సమాచారం. ఇద్దరి మధ్య ఏర్పడిన వివాదం, తదితర విషయాలపై జీవన్‌రెడ్డిని పోలీసులు ప్రశ్నించారు. ఈ విషయంలో అవసరమైనప్పుడు విచారణకు హాజరుకావాలని, పోలీసులకు సహకరించాలని పోలీసులు జీవన్‌రెడ్డికి తెలిపారు.

నేను ఏ భూమినీ కబ్జా చేయలేదు : మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

తాను ఏ భూమిని కబ్జా చేయలేదని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పోలీసులకు సహకరించేందుకే తాను పోలీస్ స్టేషన్‌కు వచ్చినట్టు మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి తెలిపారు. విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. సుప్రీంకోర్టు ఆర్డర్ కాపీతో పోలీస్ స్టేషన్‌కు వచ్చినట్టు తెలిపారు. రాజకీయ వేధింపులతోనే, తనపై కేసు నమోదు అయిందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులే భూములను కబ్జా చేస్తారని ఆరోపించారు. విచారణ విషయంలో పోలీసులు ఎన్నిసార్లు పిలిచినా సహకరిస్తానని ఆయన తెలిపారు.

# సన్నబియ్యంతోపాటు నిత్యావసర సరుకులిస్తాం




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం విప్లవాత్మకమైందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖమంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నిరుపేదలందరికి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం భారతదేశంలోనే సరికొత్త అధ్యాయాన్ని ఆవిష్కరించబోతుందని చెప్పారు. తెల్ల రేషన్‌కార్డు లేని పేదలకు కూడా సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. ఉగాది పండుగ రోజున హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. శుక్రవారం సాయంత్రం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 84 శాతానికిపైగా ప్రజలకు ఆహార భద్రత కల్పించడం స్వతంత్ర భారత దేశంలోనే ఇదే ప్రప్రథమం కావచ్చని అన్నారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభోత్సవ వేదికకు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ప్రాంగణంగా నామ కరణం చేశామన్నారు. సన్న బియ్యం పంపిణీతో 3.5 కోట్ల మంది లబ్ధిదారులకు ప్రయోజనం కలుగుతుందని వివరించారు. సన్నబియ్యం పంపిణీపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.10,655 కోట్లు ఖర్చు పెడుతున్నాయని అన్నారు. అందులో రాష్ట్రం వాటా రూ.5,175 కోట్లు, కేంద్రం వాటా రూ.5,485 కోట్లు అని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించనున్న ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో రాష్ట్ర ప్రభుత్వంపై అదనంగా రూ.2,858 కోట్ల భారం పడుతుందన్నారు. అయినా పేదల కడుపు నింపేందుకు ఉద్దేశించ బడిన ఈ పథకం ఎంత ఖర్చయినా భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని అన్నారు. కేవలం సన్నబియ్యంతో సరిపెట్టకుండా ఇతర నిత్యావసర సరుకులను కూడా ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా అందించనుందన్నారు. తెల్ల రేషన్ కార్డు ఎక్కడ ఉన్నా లబ్ధిదారులకు అన్ని చౌక ధరల దుకాణాల్లో సన్న బియ్యం అందిస్తామని అన్నారు. సన్నాలను ప్రోత్సహించిందే పేదలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ కోసమని ఆయన చెప్పారు. అందుకే ఖరీఫ్ సీజన్ 2024–25లో రికార్డు స్థాయిలో 24 లక్షల సన్న ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. రాష్ట్ర చరిత్రలోనే ఇది అరుదైన రికార్డు అని వివరించారు. అర్హులైన నిరుపేదలం దరికీ తెల్ల రేషన్ కార్డుల మంజూరికు త్వరలోనే ముహూర్తం ఖరారు చేయనున్నట్టు చెప్పారు. కొత్తగా 30 లక్షల మందికి లబ్ది జరుగుతుందనీ, తద్వారా తెల్ల రేషన్ కార్డులు కోటికి చేరడంతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శి డిఎస్ చౌహాన్‌తోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భూకంపం తీవ్రతకు కుప్పకూలిన వెయ్యి పడకల ఆస్పత్రి..




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: భారీ భూకంపం మయన్మార్, థాయ్ లాండ్ లను వణికించింది. భూకంప తీవ్రతకు ఎన్నో భవంతులు కుప్పకూలి పోయాయి. శిథిలాల కింద ఎంత మంది ప్రాణాలు కోల్పోయారో అంచనా వేయలేని పరిస్థితి ఉంది. మరోవైపు మయన్మార్ రాజధాని నేపిడాలో వెయ్యి పడకల ఆస్పత్రి కుప్పకూలింది. ఎక్కువ ప్రాణ నష్టం, అత్యధికంగా క్షతగాత్రులు ఇక్కడే ఉంటారని భావిస్తున్నారు. ఈ ఆస్పత్రిని కొత్తగా నిర్మించారు. ఇంకా పేరు కూడా పెట్టలేదు. ఆసుపత్రి శిథిలాల్లో తమ ఆత్మీయుల కోసం ఎంతో మంది గాలిస్తున్నారు. ఈ ప్రాంతంలో తీవ్ర ఆందోళన నెలకొంది. థాయ్ లాండ్, మయన్మార్ తో పాటు ఇండియా, చైనా, బంగ్లాదేశ్, వియత్నాం సహా పలు తూర్పు ఆసియా దేశాల్లో ప్రకంపనలు వచ్చాయి. 7.7, 6.4, 4.9 తీవ్రతతో మూడు భూకంపాలు వచ్చాయి.

# కేంద్ర ఉద్యోగులకు డీఏ 2 శాతం

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: కేంద్ర ప్రభుత్వంలోని ఉద్యోగులకు డియర్‌నెస్ అలవెన్స్ (కరవు భత్యం), పింఛన్‌దారులకు డియర్‌నెస్ రిలీఫ్ (డీఆర్)ను 2 శాతం పెంపునకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో జనవరి 1 నుంచి చెల్లించాల్సిన డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ) రేటు 53 శాతం నుంచి 55 శాతానికి పెరిగింది. కేంద్రం నిర్ణయంతో ప్రభుత్వ ఖజానాపై ప్రతి సంవత్సరం రూ. 6,614.04 కోట్ల మేరకు భారం పడుతుంది. కేంద్ర ప్రభుత్వంలోని సుమారు 48.66 లక్షల మంది ఉద్యోగులకు, 66.55 లక్షల మంది పింఛనుదారులకు ప్రయోజనం చేకూరుతుంది. ఏడో వేతన సంఘం ఆమోదించిన సూత్రానికి అనుగుణంగా ఈ పెంపు నిర్ణయాన్ని తీసుకున్నారు.ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో పోషక ఆధారిత పీఅండ్‌కే ఎరువులకు సబ్సిడీ మంజూరు చేస్తూ కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. రూ.37,216 కోట్లు మంజూరు చేయనుంది. న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ పథకం కింద 28 రకాల పోషక ఆధారిత ఎరువుల గరిష్ట చిల్లర ధరను తయారీదారులు, దిగుమతిదారులు తగినంత స్థాయిలో నిర్ణయించేందుకు అనుమతి ఇచ్చింది. 2025 ఖరీఫ్ సీజన్‌లో (2025 ఏప్రిల్ 1 నుంచి 2025 సెప్టెంబర్ 30 వరకు) ఫాస్ఫరస్ అండ్ పొటాషియం (పీఅండ్‌కే) ఎరువులపై పోషక ఆధారిత సబ్సిడీ (ఎన్‌బీఎస్) రేట్లను మంత్రివర్గం ఆమోదించింది. ఎలక్ట్రానిక్స్ సరఫరా గొలుసులో దేశాన్ని ఆత్మనిర్భర్‌గా మార్చడానికి ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్ తయారీ పథకానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఎలక్ట్రానిక్స్ భాగాల తయారీ వ్యవస్థలో భారీ పెట్టుబడులను (ప్రపంచ/దేశీయ) ఆకర్షించడంతో బలమైన వ్యవస్థను అభివృద్ధి చేయడంలో సహాయపడే పథకమని కేంద్ర ప్రభుత్వం తెలిపింది

# నర్సాపూర్ జి లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్..

## కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ ముఖ్య నాయకులు...



జై బాపు జై భీమ్ కార్యక్రమంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఏఎంసీ చైర్మన్ ఏనుగు లింగారెడ్డి,



ప్రతిజ్ఞ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నిర్మల్ జిల్లా నర్సాపూర్, జి మార్చు 28 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం మండల అధ్యక్షుడు ఇంద్రకరణ్ రెడ్డి, సభధ్యక్షుడిగా వ్యవహరించగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగు లింగారెడ్డి,సమత ఫౌండేషన్ చైర్మన్ సమత సుదర్శన్, పాల్గొనడం జరిగింది వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతుందని రాజ్యాంగం వల్ల ప్రతి పౌరుడికి ఉద్యోగ రాజ్యాంగ అవకాశాలు దక్కుతున్నాయని ఈ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర ఆర్ఎస్ఎస్ బిజెపి చేస్తున్నాయని ఈ విషయం ప్రతి పౌరుడికి తెలియాలని ఈ రోజు జరిగినటువంటి కార్యక్రమం ప్రతి గ్రామం లో జరపి రాజ్యాంగానీ రక్షించాలని తెలియజేశారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ఇంచార్జ్ బోజారాం పటేల్,,మాజీ సర్పంచ్ గోవింద్ రెడ్డి, మాజీ ఎంపీపీ రేఖ రమేష్, మాజీ ఎంపిటిసి మల్లేష్ మాజీ సర్పంచి భూమన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, గోపిడి గంగారెడ్డి, శ్రీధర్ రెడ్డి, గంగారాం, రాజేశ్వర్, నాకిడి నవీన్, దేవేందర్, కాంగ్రెస్ కార్యకర్తలు ముత్యం, సాజిద్,రతన్,లు పాల్గొన్నారు

# పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు బట్టలు పంపిణీ..

## అనాథలను ఆదుకుందాం అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు పిలుపు



అనాథలకు వస్త్రాలను అందజేస్తున్న మా అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు

నిర్మల్ జిల్లా కుంటాల మార్చి 28 అమృత్ తెలంగాణ కుంటాల మండలం అందాకూర్, గ్రామానికి చెందిన ముద్దం ప్రణయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సాయంతో ఈరోజు మా అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ యం ఆంజనేయులు భైంసా మండలం తదితర ప్రాంతాలలో గల నిరుపేదలకు 25 మందికి దుస్తుల దానం చేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో విట్టల్ కాంబ్లే, బాన్ని బి తాజా మాజీ సర్పంచ్ పోషెట్టి, పంచాగుడి తాజా మాజీ సర్పంచ్ ఎల్లన్న, తదితరులు పాల్గొన్నారు..

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి:ఆత్రం సుగుణక్క

అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ : ఉట్నూర్: విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ అనేది తప్పనిసరని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క పేర్కొన్నారు. ఉట్నూర్ ఐటీడీఏ సూపరింటెండెంట్ జాదవ్ గోపాల్ పదవీ విరమణ సన్మాన మహోత్సవం సందర్భంగా శుక్రవారం ఉట్నూర్ లోని పీఎంఆర్సి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సుగుణక్క దంపతులు హాజరయ్యారు. జాదవ్ గోపాల్ దంపతులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ ఐటీడీఏ ఏవో గా జాదవ్ గోపాల్ తనకు కేటాయించిన విధుల పట్ల నిబద్ధతో పనిచేసేవారని,సిబ్బందితో స్నేహభావంగా ఉంటూ కార్యాలయానికి వచ్చే ఆదివాసీ, గిరిజనులతో కలుపుగోలుగా ఉంటూ సమస్యలు తెలుసుకునే వారని గుర్తు చేశారు.





# ప్రభుత్వ నిబంధనలు పాటించని రైస్ మిల్లులపై కఠిన చర్యలు చేపట్టినట్లు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తెలిపారు.



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ జిల్లాలో ప్రభుత్వ నియమాలను పాటించని పలు రైస్ మిల్లుల యజమానులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వానికి సమయానికి ధాన్యం అందివ్వని రైస్ మిల్లర్లు, అధికారుల తనిఖీల్లో ధాన్యం నిల్వలో తేడాలు ఉన్న 9 రైస్ మిల్లులను జప్తు చేసి, చట్ట ప్రకారం కేసులను నమోదు చేసినట్టు తెలిపారు. ధాన్యానికి సంబంధించి 38 కోట్ల రూపాయల విలువైన సిఎంఆర్ ధాన్యాన్ని స్వాధీనం చేసుకొని, 20 ఎకరాల రైస్ మిల్లర్ల యజమానుల భూములను బ్లాక్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వానికి ధాన్యం బకాయి పడ్డ రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ హెచ్చరించారు.

# పేద ముస్లింలకు మౌనిష్ రెడ్డి సరుకుల పంపిణీ



ఆదిలాబాద్ : అమృత్ తెలంగాణ: సమాజంలో మతల కన్న మానవత్వమే ముఖ్యమని, అందరు సమానమేనన్న భావన రావాలనే ఉద్యేశ్యంతో రంజాన్ మాసం సందర్భంగా ముస్లీంలకు సరకులను పంపిణీ చేస్తున్నామని సామాజిక వేత్త ముడుపు మౌనిష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని కేఆర్కే కాలనీలో 200 మంది పేద ముస్లీం కుటుంబాలకు నిత్యాసరకులను అందించారు. పండుగలను ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో జరుపుకోవాలని, అందరు ఒక్కటేనన్న సందేశం ఇవ్వడానికి తాను ముస్లీం కుటుంబాలకు సరకులను పంపిణీ చేశానని ముడుపు మౌనిష్ రెడ్డి తెలిపారు. నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలుండే ముస్లీంలకు తన వంతుగా పండుగకు ముందు సరకులను అందించడం సంతోషంగా ఉందన్నారు. అవసరమున్న వారికి చేయూత ఇవ్వడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు.

# నిర్మల్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉగాది నూతన సంవత్సరం డైరీ ఆవిష్కరణ

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ నిర్మల్ జిల్లా కేంద్రం కలెక్టరేట్ కార్యాలయంలో ఉగాది నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన కొత్త డైరీ ఆవిష్కరణ జిల్లా కలెక్టర్ శ్రీమతి అభిలాష్ అభినవ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ )కిషోర్ కుమార్ మరియు ఆర్డీవో రత్న కళ్యాణి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది ఈ యొక్క డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మామడ తాసిల్దార్ సుధాకర్ తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీ బాబురావు ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ మరియు మహిళ జిల్లా అధ్యక్షులు పుష్ప సమస్త కార్యవర్గ సభ్యులు మహేందర్ విజయ్ ప్రవీణ్ జగన్ సాయన్న కమల్ సింగ్ తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ (యూనిట్) కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు









# నిర్మల్ పోలీస్ - ఆరోగ్య భరోసా

## సమాజ భద్రత మీ బాధ్యత.. మీ ఆరోగ్య రక్షణకూ తీసుకోవాలి జాగ్రత్త.. మీరు బాగుంటేనే.. సమాజం భద్రంగా ఉంటుంది..

## డా.జి. జానకీషర్మిల ఐపిఎస్, ఎస్పీ, నిర్మల్




అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : ప్రజల శాంతి భద్రతలు కాపాడటంలో మరియు నిరంతర ప్రజా క్షేమ కోసం పాటు పడటం లో జిల్లా పోలీసు లు బాధ్యతలు నిర్వహిస్తుంటారు. ఎండనక, వాననక నిరంతరం సొంత కుటుంబ సభ్యులకు కూడా సమయం ఇవ్వక పోయిన గాని ప్రజల శాంతి భద్రతలు కోసం ఎల్లా వేళల బాధ్యతలు నిర్వహిస్తుంటే వారి ఆరోగ్యం పాడవుతుంది గ్రహించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ వారికి ఆరోగ్య భద్రత కోసం జిల్లాలో గల వైద్యాధికారుతో మాట్లాడి స్వయంగా పర్యవేక్షిస్తూ జిల్లాలో పోలీసులకు ఉచితంగా మెడికల్ టెస్టు లు కోసం క్యాంప్ ను జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో ఏర్పాటు చేసారు. ఇందులో భాగంగా ఎస్పీ స్వీయ పర్యవేక్షణ లో జిల్లాలోని 30 సంవత్సరాల వయస్సు పై బడిన 703 మంది పోలీస్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించటం జరిగింది. వైద్య పరీక్షల రిపోర్టులు వచ్చిన తర్వాత సంబంధిత డాక్టర్ల కు చూపించి తగిన మందులు ఇప్పించటం జరిగింది. ఇట్టి పరీక్షలు మరియు వైద్యసేవలు ఒక నెల రోజులపాటు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో నిర్విరామంగా జరపటం లో విశేష కృషి చేసిన డాక్టర్లకు, ఆసుపత్రి ల్యాబ్ సిబ్బంది లకు , పోలీస్ సిబ్బందికి ఈ రోజు నిర్మల్ పోలీస్ ప్రధాన కార్యాలయం లో నిర్మల్ జిల్లా ఎస్పీ సన్మానించారు. వీరందరూ వీరి వీరి రోజు వారి బాధ్యతలకు ఆటంకం కలుగకుండా జిల్లా పోలీస్ సిబ్బంది కి వైద్య సేవలందించటం చాలా హర్షణీయం అని వీరిని జిల్లా ఎస్పీ ప్రశంసించారు. జిల్లా ప్రజల శాంతి భద్రత లు చూడటంలో పోలీస్ సిబ్బంది వారి ఆరోగ్యం మీద ధ్యాస పెట్టలేరు , జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యాధికారులు నిర్మల్ జిల్లా పోలీస్ సిబ్బందికి పరీక్షలు నిర్వహించినందుకు జిల్లా పోలీస్ ల తరుపున వీరందరికీ ధన్యవాదాలు తెలిపారు. పోలీస్ సిబ్బంది వైద్య అధికారులు కలసి పని చేయాలని తెలియజేసారు. ఈ పరీక్షల అనంతరం సిబ్బంది వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని సిబ్బంది అంతా చాలా ఆనందంగా ఉన్నారు. ఇట్టి కార్యక్రమం లో అవినాష్ కుమార్ ఐపిఎస్, రాజేష్ మీన ఐపిఎస్, ఏ.ఓ యూనస్ అలి, ఇన్స్పెక్టర్ లు గోవర్ధన్ రెడ్డి, ప్రేమ్ కుమార్, ప్రవీణ్ కుమార్, కృష్ణ, సమ్మయ్య, ఆర్ ఐ లు రాం నిరంజన్, శేఖర్,రామకృష్ణ,రమేష్, ఎస్ఐలు ,ఆర్.ఎస్ఐలుతదితర సిబ్బంది పాల్గొన్నారు

# ప్రజా ఉద్యమాలు విస్తృతంగా చేపట్టాలి .

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపు




సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జిల్లాలో ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపు నిచ్చారు .బాశెట్టి మాధవరావు విజ్ఞాన కేంద్రంలో జరిగిన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడారు .సీసీఐ పరిశ్రమను ప్రారంభించడంలో ,ఎయిర్ పోర్టు నిర్మాణం ,ఆదిలాబాస్ నుండీ ఆర్మూర్ వరకు రైల్వే లైన్ మంజూరు చేయకుండా కేంద్ర ప్రభుత్వం జిల్లాకు చేస్తున్న అన్యాయం పై పోరాడాలని సూచించారు .ఇటు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు . స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వేలు నిర్వహించి సమస్యలు పరిస్కారం అయ్యేంత వరకు పోరాడాలని ,కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్ళీ పని చేయాలనీ దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ , రాష్ట్ర నాయకులు స్కైలాబ్ బాబు శోభన్ ,జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లంక రాఘవులు ,అన్నమొల్ల కిరణ్ ,పూసం సచిన్ ,సీనియర్ నాయకులు బండి దత్తాత్రి , జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న , ఆర్ .సురేందర్ ,ఆర్ ,మంజుల ,ఎన్ .స్వామి నాయకులు జమున శకుంతల ,విష్ణ ,లింగాల చిన్నన్న , ఆశన్న ,స్వామి పాల్గొన్నారు .

# నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పించాలి



జన్నారం :అమృత్ తెలంగాణ: నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పించాలని తెలంగాణ నిరుద్యోగుల కళాకారుల యాక్షన్ కమిటీ రాష్ట్ర నాయకులు లింగంపల్లి రాజలింగు, కొండుకూరి రాజు అన్నారు. శుక్రవారం జన్నారం ప్రెస్క్లబ్లో పత్రికా విలేకరులతో మాట్లాడారు. నిరుద్యోగుల కళాకారులపై అసెంబ్లీలో శాసనమండలిలో మాట్లాడిన సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్-రావు మెదక్ ఎమ్మెల్సీ శేరి శుభాష్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. తెలంగాణ ఏర్పడి 12 ఏండ్లు గడిచినా.. గత ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ కళాకారుల మభ్యపెడుతూ ఏండ్లు గడుపుతున్నారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి మార్చుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నా నిరుద్యోగ ఉద్యమ కళాకారులకు సారధిలో ఉద్యోగాలిచ్చి ఆదుకోవాలని కోరారు. లేని పక్షంలో తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమాలు-ధర్నాలు-రాస్తా రోకోలు చేపడతామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా కళాకారులు ఆవునూరి సత్యం, గూడ రాజేందర్, కొల్లూరి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగి జీవితం లో పదవీ విరమణ తప్పనిసరి

పరిపాలన అధికారి సేవలు అందరికీ ఆదర్శప్రాయం
శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలి:
జిల్లా పాలనాధికారి రాజర్షి షా.
ఈ నెల 31 మార్చి 2025 న పదవి విరమణ పొందనున్న కలెక్టరేట్ పరిపాలన విభాగం అధికారి AO రామిరెడ్డి.






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఈ సందర్భంగా వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో శుక్రవారం రెవెన్యు గార్డెన్ లో AO పదవీ విరమణ ఆత్మీయ వీడ్కోలు సమావేశం ను అదనపు కలెక్టర్ ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం 38 సంవత్సరాలు పనిచేసి, సేవలు అందించిన AO రామిరెడ్డి ఈ నెలలో పదవి విరమణ పొందుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ముందుగానే ఈ కార్యక్రమాన్ని ఈ రోజు నిర్వహించుకోవడం జరుగుతున్నదని తెలిపారు టైపిస్ట్ హొదా నుండి AO వరకు రెవెన్యు లో ఎన్నో మంచి సేవలు అందించి తోటి వారికి గురువు అయ్యారని, తన సేవలు వంద శాతం పరిపూర్ణంగా అందించారని కొనియాడారు. అవకాశం ఉంటే మళ్ళీ తన సేవలను ఉపయోగించుకుంటామని, అన్నారు.రిటైర్మెంట్ తర్వాత శేష జీవితాన్ని సుఖసంతోషాలతో పాటు ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలన్నారు. అవసరమైతే విహార యాత్రలు చేయాలనీ అన్నారు. AO రామిరెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో పనిచేయడం భగవంతుని ఆశీర్వాదం వలన అదృష్టం లభించిందనీ ఈ శాఖలో పని చేయడం చాలా సంతృప్తిని ఇచ్చిందన్నారు టైపిస్టు గా గుడిహత్నూర్ లో ఉద్యోగం లో చేరి, అక్కడ ప్రజలకు సేవచేసే భాగ్యం కలిగిందని, మూడు సంవత్సరాలు టైపిస్టు గా పూర్తయిన తర్వాత సీనియర్ అసిస్టెంట్ ప్రమోషన్ మూడు సంవత్సరాలుగా ట్రైబల్ ఏరియాలో పనిచేసే అవకాశం , ఆ తరువాత వివిధ హొదాలో పని చేసి కలెక్టరేట్ లో AO గా పదవీ విరమణ, కలెక్టర్ గారి చేతుల మీదుగా సన్మానం పొందడం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, తోటి ఉద్యోగులు వారి అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో rdo వినోద్ కుమార్, AVO రాజేశ్వర్, Superendent వర్ధ, తహసీల్దార్లు, జిల్లా అధికారులు, కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

# పంజాబ్‌లో రైతాంగంపై పోలీసుల అణచివేతకు వ్యతిరేకంగా ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట SKM నిరసన


- రైతాంగానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలి
- సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ మూడ్ శోభన్




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ పంజాబ్‌లో రైతుల నిరసనపై పోలీసుల అణచివేతకు వ్యతిరేకంగా దేశవ్యాప్త పిలుపు లో భాగంగా ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ మూడ్ శోభన్ మాట్లాడుతూ.. భగవంత్ సింగ్ మాన్ నేతృత్వంలోని పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, పంజాబ్ పోలీసులు జగ్జిత్ సింగ్ దల్లెవాల్ , శ్రవాన్ సింగ్ పాంధర్‌లతో సహా 350 మంది రైతు నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసి జైలులో పెట్టారు. ఖనౌరి, శంభు సరిహద్దులలో ఆందోళన చేస్తున్న రైతుల టెంట్లు, వేదికలను పోలీసులు బుల్డోజర్లతో కూల్చివేసి, ట్రాక్టర్ ట్రైలర్లు, ట్రాలీలు ఇతర ఉపకరణాలను బలవంతంగా తొలగించారు. 2025 మార్చి 3, 4 తేదీలలో పంజాబ్ అంతటా ఇలాంటి అణచివేత కొనసాగింది. మార్చి 5 నుండి చండీగఢ్‌లో SKM ప్రకటించిన ప్రదర్శన వారం రోజుల ధర్నాను అడ్డుకోవడానికి బల్బీర్ సింగ్ రాజేవాల్, రుల్దు సింగ్ మాన్సా వంటి నాయకులు సహా 800 మందికి పైగా SKM కార్యకర్తలను అరెస్టు చేసి జైలులో పెట్టారు. ఇటువంటి వరుస పోలీసు అణచివేత యొక్క దృఢమైన సందేశం ఏమిటంటే, AAP నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రైతుల జీవితాలను, జీవనోపాధిని నాశనం చేసిన కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపే హక్కును బలవంతంగా అణచివేస్తోంది. నిరసన తెలిపే పౌరుల రాజ్యాంగ హక్కు ప్రజాస్వామ్య సమాజానికి పునాది రాయి. SKM యొక్క ప్రధాన నాయకులు మరియు కార్యకర్తల అరెస్టును ధైర్యంగా ఎదుర్కొన్న పంజాబ్ రైతులు 2025 మార్చి 5న పంజాబ్ అంతటా భారీ శాంతియుత ప్రదర్శనలు నిర్వహించారు. ఖనౌరి, శంభు పంజాబ్ సరిహద్దులను ఆందోళన చేస్తున్న రైతులు , కేంద్ర ప్రభుత్వ ఆదేశం మేరకు హర్యానా పోలీసులు మూసివేశారు. రైతు సంఘాలు MSP@C2+50, రుణమాఫీ వంటి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్ల కోసం పోరాడుతున్నాయి. నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం భారతదేశంలో ప్రతిరోజూ 31 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నందున వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించడం ద్వారా మరియు వారిని అప్పుల నుండి విముక్తి చేయడం ద్వారా రైతుల పోరాటాన్ని పరిష్కరించాల్సిన బాధ్యత ఉంది. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం రూ. 16 లక్షల కోట్ల కార్పొరేట్ రుణాలను మాఫీ చేసింది, కానీ ఒక్క రూపాయి కూడా రైతు రుణాన్ని మాఫీ చేయలేదు. వ్యవసాయ సంక్షోభాన్ని పరిష్కరించడానికి MSP@C2+50 రుణ మాఫీ తప్పనిసరి కాబట్టి, కార్పొరేట్ శక్తులకు, పోలీసు అణచివేతకు వ్యతిరేకంగా ఆందోళన జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చ జిల్లా నాయకులు బండి దత్తత్రి, స్వామి, పూసం సచిన్, ఉయిక విష్ణు, సునీల్, జగన్ సింగ్, నంది రామయ్య, శ్రీను, మహేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు అభినందనలతో... బండి దత్తత్రి

# ఎన్నికల నిర్వహణకు సలహాలు, సూచనలు అందించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.






అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమీక్షలో భాగంగా గత పలు ఎన్నికల్లో పోలీసు శాఖ వారి సహకారం, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల నిర్వహణ ప్రత్యేక ఏర్పాట్లు, ఎన్నికల నిర్వహణ తీరుకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరింత మెరుగ్గా రాబోవు ఎన్నికలను నిర్వహించాలన్నారు. అన్ని వర్గాలకు చెందిన ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు వినూత్న కార్యక్రమాలు అమలుకు, పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి మార్గదర్శకాల పట్ల ప్రతి ఒక్క సిబ్బంది అవగాహన కల్గి ఉండాలని, ప్రతి ఒక్కరికి తమ పాత్ర పట్ల , విధులు గురించి పూర్తిగా తెలిసి ఉండాలని అన్నారు. సజావుగా శాంతి భద్రతల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుకు చేపట్టాల్సిన చర్యల గురించి సలహాలు అందించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో పటిష్ట ఏర్పాట్లు చేయడం ద్వారా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించామన్నారు. ఓటింగ్ శాతం పెంచేందుకు వినూత్న కార్యక్రమాలను చేపట్టామని, రానున్న రోజులలో ఎన్నికలను ఇది స్ఫూర్తితో మరింత పకడ్బందీగా నిర్వహిస్తామని, ఓటింగ్ శాతాన్ని మరింత పెంచుతామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రబి సీజన్ కు సంబంధించి వరి కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు.






అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రబి వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వరి కొనుగోలు ప్రక్రియలు ఎటువంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేయాలన్నారు. కొనుగోలు ప్రక్రియను చేపట్టే సిబ్బంది మొత్తం వరి కొనుగోలు ప్రక్రియ పై పూర్తి అవగాహనను కలిగి ఉండాలన్నారు. ఓపిఎంఎస్ యాప్ తో పాటు, జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియలను సులభతరం చేసేందుకై ప్రత్యేకంగా రూపొందించిన లోకల్ యాప్ పై, ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. వరి కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు టెంట్ త్రాగునీరు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు.

సరిపడినన్ని గన్నీ బస్తాలు, టార్పాలిన్లు, తూకపు యంత్రాలు, తేమయంత్రాలు, తదితర పరికరాలన్నీ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో రత్నకళ్యాణి, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం వేణుగోపాల్, డిసిఒ పాపయ్య, ఇన్ ఛార్జ్ డిఆర్డిఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రౌడీయిజాన్ని ఉక్కు పాదంతో అణిచివేస్తాం - ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి.


చట్టాన్ని చేతిలోకి తీసుకునే వారిపై పోలీసు చర్యలు తప్పవు.
ముకుమ్మడి దాడి, కిడ్నాప్ కేసులో 9 మంది పై కేసు నమోదు, ఆరుగురి అరెస్ట్.
మూడు ఆటోలు, మూడు సెల్ ఫోన్లో స్వాధీనం.
బాధితుని వివస్త్రున్ని చేసి కొట్టిన నిందితులు.
ప్రధాన నిందితుడు షేక్ సలీం ఏ కైంచి సలీం అరెస్టు కోసం ప్రత్యేక బృందం ఏర్పాటు.
ఆలస్యంగా ఫిర్యాదుతో కేసు నమోదు, దర్యాప్తు.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పరిధిలో ఎలాంటి రౌడీయిజాన్ని నిర్వహించకుండా ఉక్కు పదంతో అణచివేస్తామని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. రౌడీయిజాన్ని నిర్వహిస్తే గాని, చట్టాన్ని చేతిలో తీసుకున్న వారిపై కఠిన పోలీసు చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

వివరాలలో

ఎ1) షేక్ ఇజాస్ s/o షేక్ రోషన్, బంగారిగూడ,.
ఎ2) షేక్ సలీం ఏ కైంచి సలీం, బంగారిగూడ. (పరారీ)
ఎ3)షేక్ సోహెల్ ఏ పాడు, మసూద్ నగర్,
ఎ4) రాహేల్ (పరారీ)
ఎ5) షేక్ ముజీబ్., ఏ ముజ్జు బంగారిగూడ.
ఎ6) హసీబుల్లా ఏ లతీఫ్, ఖానాపూర్.
ఎ7) అమర్ ఛాఉస్, మహాలక్ష్మి వడ.
ఎ8) సయ్యద్ జుబేర్, ఖానాపూర్.
ఎ9) సలీం (పరారీ)

ఈనెల 26వ తారీఖున స్థానిక అదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు బంగారిగూడకు చెందిన బాధితుడు సయ్యద్ జహీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, విచారణ చేపట్టగా. జనవరి 8 2025 వ తారీఖున అదిలాబాద్ వినాయక చౌక్ ప్రాంతం నందు బాధితున్ని ఎ1 షేక్ ఇజాజ్ అనే వ్యక్తి ఆటోలో కిడ్నాప్ చేసి ఎ2 షేక్ సలీం, ఇంటిలో బంధించి బాధితున్ని వివస్త్రున్ని చేసి 9 మంది నిందితులు కలిసి కొట్టడం జరిగిందని తెలిపారు. ఈ వ్యవహారం అంతా వీడియోలలో చిత్రీకరించి సోషల్ మీడియాలలో పోస్టల్ చేసి బాధితుని అవమాన పరచడం జరిగింది అని తెలిపారు. బాధితుడు ఆలస్యంగా ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చిన ఉదాంతాన్ని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి వివరించారు. బాధితున్ని తీవ్రంగా బాధించి పోలీసులకు ఫిర్యాదు చేస్తే చంపేస్తామంటూ బెదిరించిన వీరందరి పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వీడియోల ఆధారంగా మరియు బాధ్యతలు ఫిర్యాదు మేరకు అవమానించిన కొట్టిన కిడ్నాప్ చేసిన వారందరిపై



మాట్లాడుతున్న జీవన్ రెడ్డి డిఎస్పి

కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. వీరందరిపై ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 84/25 తో అండర్ సెక్షన్ 126(2),127(2), 140(3) ,133,115(2),351(3) బి.ఎన్.ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేయబడి దర్యాప్తు జరుగుతుందని తెలిపారు. చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమేనని, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి హెచ్చరించారు. సంఘ వ్యతిరేక కార్యక్రమాలు, చట్ట వ్యతిరేక పనులు, చట్టాన్ని చేతిలోకి తీసుకున్న వారందరిపై పోలీసు చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేయబడతాయని తెలియజేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు %ూ%2 షేక్ సలీం ఏ కైంచి సలీం పై ఇదివరకే ఆదిలాబాద్ జిల్లా నందు మర్డర్ కేసు మరియు ఆమ్స్ కేసు నందు నిందితుడుగా ఉన్న విషయాన్ని తెలియజేశారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఇతని అతి త్వరలో పట్టుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

# ముధోల్ లో ఇఫ్తార్ విందు..



ముధోల్ :అమృత్ తెలంగాణ: రంజాన మాసం పురష్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శుక్రవారం ముధోల్ లోని సిద్దిక్ పంక్షన్ హాల్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. దీంతో ముస్లిం సోదరులు, అధికారులు, నాయకులు, అధికారులు, ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు. ప్రభుత్వం అన్ని పండుగులకు ప్రాధాన్యత ఇస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రేడ్డి, భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, వైస్ ఛైర్మన్ మహ్మద్ పారుక్ హైమద్, తహశీల్దార్ శ్రీకాంత్, ట్రేనిఎస్ఐ శ్రావణి, ఎంపిడిఓ శివ కుమార్, ఎస్ ఐ సంజీవ్, పంచాయతీ ఇఓఅన్వర్, నాయకులు అఫ్రోజ్ ఖాన్, ఎజాజ్, ఖాలీద్, ఇమ్రాన్ ఖాన్, సమీ, బషీర్, శ్రీనివాస్ గౌడ్, పోతన్న యాదవ్, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# యువత సమాజానికి ఆదర్శంగా ఉండాలి

బజార్ హత్నూర్ : అమృత్ తెలంగాణ:యువత సమాజానికి ఆదర్శంగా ఉండాలని యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దని సీఐ వేంకటేశ్వర రావు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సోషల్ మీడియా, మాదక ద్రవ్యాల పై పోలీసుల అధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వేంకటేశ్వర రావు మాట్లాడుతూ సోషల్ మీడియా, మాదక ద్రవ్యాల వినియోగం కరోనా వైరస్ కంటే అత్యంత భయంకరమైనదని అన్నారు. డ్రగ్స్ విని యోగం సమాజంలో అతి పెద్ద సమస్యగా మారిందని, ముఖ్యంగా యువత వాటి బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చెడు స్నేహాల వలన మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్న యువత తమ భవిష్యత్తు్ను తామే నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల అమ్మ కాలు, వినియోగం వంటివి గుర్తిస్తే 100 టోల్ ఫ్రీ నెంబర్కు సమాచారం అందించాలని కోరారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే





కావలి అమృత్ తెలంగాణ: మార్చ్ 28. దగదర్తి మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవ మరియు శంకుస్థాపన కార్యక్రమాలు కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి నిర్వహించారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రారంభోత్సవాలు నిర్వహించారు. కాట్రాయపాడు గ్రామపంచాయతీలో రూ.24 లక్షలు వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, బాడుగుడి పాడు గ్రామపంచాయతీలో రూ. 11 లక్షల 20 వేల వ్యయతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయం బిల్డింగ్ కు ప్రారంభోత్సవం కార్యక్రమం చేశారు. అలాగే మనుబోలుపాడు గ్రామపంచాయతీలో రూ. 24 లక్షల 50 వేల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, మారెళ్ళపాడు గ్రామ పంచాయతీలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, దుండిగం గ్రామపంచాయతీలో 20 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, ఐతంపాడు పాతురులో రూ.5లక్షలు, ఐతంపాడు కొత్తూరులో రూ. 13 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, రంగసముద్రం గ్రామపంచాయతీలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, సిద్ధారెడ్డి పాలెంలో గ్రామ పంచాయతీలో రూ.13 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, తిమ్మారెడ్డి పాలెం గ్రామ పంచాయతీలో రూ.32 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేశారు. చెన్నూరు గ్రామపంచాయతీ లోని చెరువును గ్రామ కొలనుగా సుందరీకరణ చేయుటకు రూ.కోటి 75 లక్షల పనికి శంకుస్థాపన చేశారు. కట్టుబడిపాలెం గ్రామ పంచాయతీలో రూ.13 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, చెన్నూరులో రూ.17.5 లక్షల వ్యయంతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ కు, రూ. 15.74 లక్షల వ్యయంతో నిర్మించిన పాల సీతలీకరణ కేంద్రానికి ప్రారంభోత్సవం నిర్వహించారు. ఆయా గ్రామాలకు విచ్చేసిన ఎమ్మెల్యేకు సాదరసత్కారాల మధ్య ప్రజలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలు సుభిక్షంగా ఉండాలని గ్రామాల్లో అనేక మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. వ్యాపారాలన్నీ దూరంగా పెట్టి సేవ చేయడానికి వచ్చాను అని తెలిపారు. మనకు నీరు సమృద్ధిగా రావడం కోసం ఆయకట్టు స్థిరీకరణ పై అసెంబ్లీలో మాట్లాడటం జరిగిందని తెలిపారు. డిఆర్, డియం ఛానల్ పనులు పూర్తయితే నియోజకవర్గంలో నీటి కొరత లేకుండా, రెండు పంటలు పండించుకుంటూ సస్యశ్యామలం అవుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్లు నిర్మిస్తామని, సిసి రోడ్లు పూర్తయిన గ్రామాల్లో డ్రైనేజీలను నిర్మిస్తామని తెలిపారు.

ఇల్లు లేని పేదలు కాలనీల కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, అర్హులైన ప్రతి ఒక్కరికి కాలనీ ఇచ్చి తీరుతామని తెలిపారు. పెన్షన్ రాని వారికి త్వరలో పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు మే నెలలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. రైతన్నలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దగదర్తి మండల టిడిపి అధ్యక్షులు అల్లం హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి చేజర్ల ఇబ్రీన్, టిడిపి నాయకులు జలదంకి శ్రీహరి నాయుడు, కండ్లగుంట మధుబాబు నాయుడు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# తాగునీటికోసం గోసపడుతున్న బావురావుపేట్ కాలనీవాసులు




జైపూర్ :అమృత్ తెలంగాణ: చెన్నూరు మండలం బావురావుపేట ఆదివాసు కాలనీవాసులు గొంతు తడుపుకోవడం కోసం గోసపడుతున్నారు. గత రెండు సంవత్సరాలుగా తాగునీటి సమస్యతో సతమతమవుతున్న కాలనీవాసులు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం చెన్నూర్ ఎంపీడీవో కార్యాలయం ముందు ఖాళీ బిందెలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంఖ్య రవి మాట్లాడుతూ.. ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వ పెద్దలు పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఓట్లు, సీట్లు తప్ప ప్రజల పార్టీ అవసరం లేకుండా పోయిందని అన్నారు. ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించాలని డిమాండ్ చేశారు. బాబురావుపేట్ కాలనీలో 80 కుటుంబాలు 400 మంది జీవిస్తుండగా.. ఈ కాలనీకి రోడ్లు నిర్మించకపోగా.. తాగునీటిని కూడా సమకూర్చలేకపోతున్నారని అన్నారు. తాగునీటి కోసం సమీప వ్యవసాయ బోరుబావుల నుండి నీటిని తెచ్చుకోవడం కోసం రెండు కిలోమీటర్లు కాలినడకతో వెళ్లి రావాల్సి వస్తుందని తెలిపారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గత వారం రోజులుగా కాలనీలో ఇంటింటికి తిరిగి చేపట్టిన సర్వే ద్వారా కాలనీ వాసులు కనీస సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు గుర్తించినట్లు తెలిపారు.

ఇప్పటికైనా అధికారులు తగువిధంగా స్పందించి ఆదివాసి కాలనీవాసుల సౌకర్యార్థం కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోడెంకి చందు, ఉమారాణి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు. ఉమారాణి, సిడం సమ్మక్క, బుధక్క, సరిత, నగేష్,రమాదేవి, యామిని, శంకరక్క,కరిపెత చిన్నక్క,బావురావు పేట గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

బజార్ హత్నూర్ :అమృత్ తెలంగాణ: నేటిబాలలే రేపటి పౌరులని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పిప్రి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవానికిముఖ్యఅతిథిగాఆయనహాజరయ్యారు. ముందుగా గ్రామంలోనిఅంబెద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కి గ్రామ మహిళలుఘనంగాస్వాగతంపలికిశాలువతో సన్మానిం చారు.అనంతరంపాఠశాలవిద్యార్థులుపలు ప్రదర్శనలతో ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. పాఠశాల వార్షికోత్స వంలో బాగంగాజ్యోతిప్రజ్వలనచేసిఎమ్మెల్యే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్



మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని ఈరోజు చదువున్న చదువే రేపు మన భవిష్యత్తుకు బాటలు వేస్తుందని అన్నారు.తానుకూడాప్రభుత్వపాఠశాలలోచదివిఎమ్మెల్యే అయ్యాయని మీరందరు కూడా ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో, రాజకీయాల్లో రాణించాలని అన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతి.. రోడ్డు ప్రమాదమా.. హత్యనా?

కడప అమృత్ తెలంగాణ: మార్చ్28.పాస్టర్ ప్రవీణ్ మృతి రోడ్డు ప్రమాదమా లేక హత్యనా? విచారణ చేపట్టి అందుకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఏపీపీఎఫ్ జిల్లా అధ్యక్షులు మల్లెం విజయ భాస్కర్ డిమాండ్ చేశారు.శుక్రవారంపాత రిమ్స్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాస్టర్ ప్రవీణ్ రాజమండ్రి ప్రాంతం హైవే రోడ్డు ప్రమాదంలో చనిపోయారని ఆ ప్రాంతపు పోలీసు వారు చెబుతున్నారు. ఇది రోడ్డు ప్రమాదం కాదు. హత్య జరిగింది అని అక్కడ చూసినవారు, అక్కడికి వెళ్లి ప్రత్యక్షంగా చూసినవారు ఇది ముమ్మాటికి హత్య అనిఅంటున్నారన్నారు.ఈ కేసులో పోలీసులు అన్ని కోణముల నుండి పూర్తిస్థాయిలోన్యాయ విచారణ చేయాలి. అనుమానితులను అదుపులోకి తీసుకోవాలి. పాస్టర్ ప్రవీణ్ కడప జిల్లా వాసి. వారి మరణం మాకు తీవ్రమైన బాధ కలిగించింది. మొదటగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలుపుతున్నాం ఆయన అన్నారు.రెండు తెలుగు రాష్ట్రాల్లో క్రైస్తవుల పక్షాన మంచి పేరు సంపాదించుకొని అనేకమంది కి సహాయం చేస్తూ ఉన్నత స్థాయికి ఎదిగిన పాస్టర్ ప్రవీణ్ మరణం మా హృదయాలను కలిసి వేసిందన్నారు. ఆయన మరణం క్రైస్తవ సమాజానికి తీరని లోటు అన్నారు.


# ఊపేయడానికి సిద్ధమైన హాట్ బ్యూటీ!




అమ్మడు తొలుత ఓ లవ్ స్టోరీతో వచ్చిన సమయంలో పూరి కళ్లలో పడటంతో 'ఇస్మార్ట్ శంకర్' లో చాన్స్ అందుకుంది. 'ఇస్మార్ట్ శంకర్' తో హాట్ బ్యూటీ గా వెలుగులోకి వచ్చిన నభా నటేష్ గురించి పరిచయం అవసరం లేదు. అమ్మడు తొలుత ఓ లవ్ స్టోరీతో వచ్చిన సమయంలో పూరి కళ్లలో పడటంతో 'ఇస్మార్ట్ శంకర్' లో చాన్స్ అందుకుంది. దీంతో నభా అవకాశాలకు దూరమైంది. సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్ గా ఉంటూ అటెన్షన్ డ్రా చేస్తుంది. ఇన్ స్టాలో వెడెక్కించే ఫోటోలతో..భంగిమలతో అలరిస్తుంది. ఈ నేపథ్యంలో తాజాగా బ్యూటీ ఐటం భామగా కొత్త టర్నింగ్ తీసుకుంది. అదీ బాలీవుడ్ లో ఆ ఛాన్స్ రావడం విశేషం. సన్ని డియోల్ హీరోగా గోపీచంద్ మలినేని ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్- పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థలు హిందీలోనే నిర్మిస్తున్నాయి. ఇందులో ఐటం పాటకు పలువురు భామల్ని పరిశీలించి చివరిగా నభా నటేష్ ని ఎంపిక చేసారు. ఈ పాట కోసం హైదరాబాద్ లో ప్రత్యేకంగా ఓ భారీ సెట్ ని సిద్ధం చేసారు. నేటి నుంచే ఆ పాట చిత్రీ కరణ కూడా మొదలవుతుందని సమాచారం. ఇప్పటి వరకూ నభా నటేష్ ఐటం పాటల్లో నటించలేదు. తొలిసారి ఆ రకంగానూ అమ్మడు అదృష్టాన్ని పరీక్షించుకుంటుంది. హీరోయిన్ అవకాశాలు లేని నేపథ్యం లో? మొదలైన ఈ కొత్త జర్నీతోనైనా బిజీ అవుతుందేమో చూడాలి. తెలుగులో చివరిగా డార్లింగ్ చిత్రంలో నటించింది. ఈ సినిమా గత ఏడాది రిలీజ్ అయింది. ఆ తర్వాత మళ్లీ కొత్త ప్రాజెక్ట్ దేనికి సైన్ చేయలేదు.

# ఐకాన్ స్టార్.. 22 ఏళ్ల బ్లాక్ బస్టర్ జర్నీ!

స్టైలిష్ స్టార్ నుంచి నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఐకాన్ స్టార్ వరకు అల్లు అర్జున్ చేసిన సినీ ప్రయాణం ఒక బిగ్ రికార్డ్ అనే చెప్పాలి. స్టైలిష్ స్టార్ నుంచి నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఐకాన్ స్టార్ వరకు అల్లు అర్జున్ చేసిన సినీ ప్రయాణం ఒక బిగ్ రికార్డ్ అనే చెప్పాలి. 2003లో గంగోత్రితో అరంగేట్రం చేసిన బన్నీ, మొదటి సినిమా నుంచే తన ప్రత్యేకతను చాటాడు. తర్వాత వచ్చిన ఆర్య సినిమాతో యూత్ ఐకాన్‌గా నిలిచిన అతడు.. 'బన్నీ', 'దేశముదురు', 'పరుగు', 'ఆర్య 2' లాంటి హిట్ సినిమాలతో తన స్టైల్, డాన్స్, యాక్టింగ్‌కు మాస్ ఫాలోయింగ్‌ను సొంతం చేసుకున్నాడు. బన్నీ ప్రయాణంలో వేదం, జులాయి, సరైనోడు, దువ్వాడ జగన్నాథం, అల వైకుంఠపురములో' వంటి చిత్రాలు నటుడిగా అతన్ని మరో లెవెల్ కు తీసుకు వెళ్లాయి. ఇప్పుడైతే 'పుష్ప' సినిమా అతని కెరీర్‌కు మరింత బూస్ట్ ఇచ్చింది. దర్శకుడు సుకుమార్‌తో కలిసి చేసిన ఈ మాస్ యాక్షన్ డ్రామా రెండు భాగాలుగా తెరకెక్కింది. 'పుష్ప 2: ది రూల్' ప్రపంచవ్యాప్తంగా రూ.1800 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి బన్నీకి పాన్ ఇండియా స్టార్‌డమ్‌ను మరింత పక్కాగా తీసుకువచ్చి అంతే కాకుండా, ఈ సినిమాతో బన్నీ నేషనల్ అవార్డ్ గెలుచుకున్న తొలి తెలుగు నటుడిగా నిలిచాడు. ఇది అతని కెరీర్‌లోనే గోల్డెన్ మైలురాయి. పుష్ప 2 తర్వాత బన్నీ స్పీడ్ మోడ్‌లోకి వెళ్లాడు. ఇంతకాలం ఒకే ప్రాజెక్ట్‌పై ఫోకస్ చేసిన బన్నీ, ఇప్పుడు ఒకేసారి రెండు సినిమాలను ప్లాన్ చేస్తున్నాడు. అట్లీ దర్శకత్వంలో ఓ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్, త్రివిక్రమ్ డైరెక్షన్‌లో ఒక ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామా.. రెండూ పాన్ ఇండియా రేంజ్‌లో ప్లాన్ అవుతున్నాయి. రెండు సినిమాలను 2025లో బ్యాక్ టు బ్యాక్ సెట్స్‌పైకి తీసుకురావాలనే తపనతో బన్నీ ముందుకెళు తున్నాడు. ఫ్యాషన్, హ్యాండ్‌సమ్‌నెస్, స్టైల్.. ఇలా. బన్నీ యూత్‌లో మాత్రమే కాదు, ఫ్యామిలీ ఆడియన్స్‌లోనూ మంచి క్రేజ్




సంపాదించుకున్నాడు. గత రెండు దశాబ్దాల్లో బన్నీ చేసిన ప్రయోగాలు, విజయాలు చూసిన అభిమానులకు ఇప్పుడు అతనిలో ఉన్న విజన్ స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం బన్నీ పాన్ ఇండియా స్టార్స్‌లో అత్యంత బిజీ హీరోగా ఉన్నాడు. 'పుష్ప' క్రేజ్‌ను నిలబెట్టుకోవడమే కాకుండా.. దాన్ని దాటిపోయే విధంగా ప్రాజెక్ట్స్ ప్లాన్ చేస్తున్నాడు. 22 సంవత్సరాల సినీ ప్రయాణంలో ఎన్నో రికార్డులను సాధించిన అల్లు అర్జున్.. మరో రెండు దశాబ్దాలు కూడా అగ్రస్థానంలోనే ఉంటాడని చెప్పడానికి ఎలాంటి సందేహం లేదు. మరి అట్లీ, త్రివిక్రమ్ సినిమాలతో బన్నీ ఇంకెంత ఎత్తుకు చేరుకుంటాడో చూడాలి.

# మహేష్ ఫ్యాన్స్‌కి బిగ్ గుడ్ న్యూస్..!


అంటే సినిమా కచ్చితంగా 2026 చివర్లో లేదా 2027 లో విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. మహేష్ బాబు గత ఏడాది సంక్రాంతికి 'గుంటూరు కారం' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఏడాది పాటు ప్రీ ప్రొడక్షన్ వర్క్ తర్వాత ఇటీవల రాజమౌళి దర్శకత్వంలో సినిమా షూటింగ్‌కి జాయిన్ అయ్యాడు. హైదరాబాద్‌లో ఒక షెడ్యూల్‌ను పూర్తి చేసిన రాజమౌళి ఇటీవలే ఒడిశాలో రెండో షెడ్యూల్‌ను పూర్తి చేశాడు. మహేష్ బాబు నటిస్తున్న ఈ సినిమాను రాజమౌళి ఎప్పుడు విడుదల చేసేది క్లారిటీ లేదు. కానీ రాజమౌళి గత సినిమాలకు తీసుకున్న టైమ్‌ను చూస్తే మహేష్ బాబు సినిమాకు కూడా కనీసం రెండేళ్లు మేకింగ్‌కు తీసుకునే అవకాశాలు ఉన్నాయి. అంటే సినిమా కచ్చితంగా 2026 చివర్లో లేదా 2027 లో విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. రాజమౌళి సినిమా కోసం మహేష్ బాబు ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ గ్యాప్ లో మహేష్ బాబు పాత సినిమాలను రీ రిలీజ్ చేస్తున్నారు. అంతే కాకుండా మహేష్ బాబు డబ్బింగ్ చెప్పిన ముఫాసా : ది లయన్ కింగ్ సినిమాను ఆస్వాదిస్తున్నారు. మహేష్ బాబు డబ్బింగ్ చెప్పిన ముఫాసా సినిమాకు తెలుగు



రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున కటౌట్లు ఏర్పాటు చేసిన విషయం తెల్సిందే. ముఫాసా సినిమాకు తెలుగులో మహేష్ బాబు క్రేజ్ కారణంగా మంచి స్పందన దక్కింది. భారీ వసూళ్లు సాధించిన సినిమాగా ముఫాసా హాలీవుడ్ సినిమాల సరసన నిలిచింది. థియేట్రికల్ రిలీజ్‌లో హిట్ అయిన ముఫాసాను ఎప్పుడు ఓటీటీలో స్ట్రీమింగ్ చేస్తారా అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గత ఏడాది డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ముఫాసా సినిమాను ఎట్టకేలకు ఓటీటీ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చారు.




# రంగు రంగు రెక్కల సీతాకోక చిలుక..!



బాలీవుడ్ లో కొంతమంది భామలు రెగ్యులర్ గా వార్తల్లో ఉండాలని ఆరాటపడతారు. అలా ఉంటేనే అవకాశాలు వస్తాయన్న ఆలోచన కూడా ఉంటుంది. అందుకే ప్రతి విషయంలో తమ సందడి అందరికి తెలిసేలా చేస్తారు. స్టార్ ఫ్యామిలీ నుంచి వచ్చిన వారైతే ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉంటారు. మీడియా అటెన్షన్ మొత్తం వారి మీదే ఉండేలా చూసే బాలీవుడ్ స్టార్స్ లో శ్రీదేవి తనయ జాన్వి కపూర్ ఒకరు. వరుస సినిమాలతో సందడి చేస్తున్న అమ్మడు రెగ్యులర్ గా వార్తల్లోనూ ఉంటుంది. రీసెంట్ గా మిలి సినిమా ప్రమోషన్స్ కోసం మరింతగా చురుగ్గా పాల్గొన్నది జాన్వి. అక్కడ ఇక్కడ అనే తేడా లేకుండా ఎక్కడ పడితే అక్కా జాన్వి సినిమా ప్రమోషన్స్ చేస్తూ వచ్చింది. హీరోయిన్ గా నటించడమే కాదు ప్రమోషన్స్ లో కూడా తను పాల్గొంటూ సినిమాకు సపోర్ట్ గా నిలుస్తుని. మిలి సినిమా తండ్రి బోనీ కపూర్ నిర్మించడం వల్ల సినిమా మీద ఇంకా ఎక్కువ శ్రద్ధ చూపించింది జాన్వి కపూర్. ఫ్రైడే రిలీజైన మిలి సినిమా పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. అయితే ఆల్రెడీ మళయాళ వర్షన్ చూసిన ఆడియన్స్ కి ఈ సినిమా అంతగా ఎక్కకపోవచ్చు. సినిమా ప్రమోషన్స్ కోసమో లేక రెగ్యులర్ గానో కానీ లేటెస్ట్ గా తన లెహంగా కాస్ట్యూం తో ఫోటోలని సోషల్ మీడియాలో షేర్ చేసింది జాన్వి కపూర్.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com